24 లోపు జగనన్న విద్యా దీవెన పథకం లబ్ధికి

ఉమ్మడి ఖాతా తెరవాలి : కలెక్టర్

విద్యా దీవెనపై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్
జగనన్న విద్యాదీవెన నాలుగో విడత పథకం లబ్ధి కోసం సంబంధిత విద్యార్థి, తల్లి పేరుతో ఉమ్మడి ఖాతా తప్పనిసరిగా తెరవాలని ఈనెల 24వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఈ విషయంలో విద్యార్థులకు బ్యాంకుల్లో సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సంక్షేమశాఖల అధికారులు, బ్యాంకర్లతో నాలుగో విడత జగనన్న విద్యాదీవెన లబ్ధి పొందేందుకు అవసరమైన ఖాతాలు తెరిచే విషయంలో బ్యాంకర్లు తీసుకోవలసిన చర్యలపై తగు ఆదేశాలు ఇచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు జగనన్న విద్యాదీవెన నాలుగో విడత లబ్ధి పొందేందుకు సంబంధింత విద్యార్థి, తల్లిపేరుతో ఉమ్మడిఖాతా తప్పనిసరిగా తెరిచే ప్రక్రియను ఈనెల 24వ తేదీ లోపు పూర్తి చేయాలని, ఇందుకు బ్యాంకర్లు వారి బ్యాంకులకు వచ్చే విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందివ్వాలని అన్నారు. విద్యార్థి, తల్లి పేరుతో ఉమ్మడి బ్యాంకు ఖాతా ఉంటేనే జగనన్న విద్యాదీవెన నాలుగో విడత లబ్ధి చేకూరుతుందన్నారు. ఎస్సీ విద్యార్థులకు, 2022-23 విద్యా సంవత్సరంలో డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఐటిఐ పూర్తిచేసిన విద్యార్థులకు ఉమ్మడిఖాతా అవసరం లేదన్నారు. బీసీ, ఈబీసీ, మైనారిటీ, కాపు, ఎస్‌టిలు ఉమ్మడి ఖాతా తెరవాలని తెలిపారు. ఉమ్మడి ఖాతా తెరిచేందుకు బ్యాంకులకు వచ్చిన విద్యార్థులకు బ్యాంకులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన పూర్తిసహాయ సహకారాలు అందివ్వాలన్నారు. సమావేశంలో సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అధికారులు రాజ్యలక్ష్మి, రబ్బానీ బాష, ఎల్‌డిఎం హరీష్, వివిధ బ్యాంకుల అధికారులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా

ప్రజా సమస్యల పరిష్కారం: జెసి

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్, మేయర్, కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు పాజిటివ్ థింకింగ్ కలిగి ఉండాలని, ప్రభుత్వం ఏ ఉద్దేశంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహించాలని తలపెట్టిందో ఆ ఉద్దేశ్యం నెరవేర్చేలా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజాసమస్యల పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెసితోపాటు నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అరుణ తదితరులు పాల్గొన్నారు. జెసి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వారంలో రెండురోజులు క్షేత్రస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వచ్చే వినతులను సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు పరిష్కరించిన వినతులపై శాఖాధిపతులు తప్పనిసరిగా పరిశీలించి, నిబంధనల మేరకు సమస్య పరిష్కరించారో లేదో చూడాలన్నారు. ప్రజా సమస్యలను చిన్న కారణాలతో రిజెక్ట్ చేయవద్దని, వాటిని పరిష్కరించేందుకు వీలైన మార్గాలను అర్జీదారులకు తెలియ చెప్పాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు విధిగా తమ పరిధిలోని వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని వాటికి సంబంధించి సరైన కారణాలను తప్పకుండా చెప్పాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పరిష్కరించిన అర్జీలపై రెండు వారాల తర్వాత సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. కమిషనర్ అరుణ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి వీలుగా క్షేత్రస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజల నుంచి వచ్చే వినతులను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. హౌసింగ్, డిఆర్‌డిఎ, మెప్మా పిడిలు పద్మనాభం, తులసి, రాధమ్మ, ఆర్‌డిఓ చెన్నయ్య, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ ప్రభావతి దేవి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్థక, మత్స్య, సహకార శాఖల అధికారులు మురళీ కష్ణ, మధుసూధనరెడ్డి, డాక్టర్ ప్రభాకర్, రవి కుమార్, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని...

చిరుత మృతి

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చిరుతపులి

ప్రజాశక్తి -వి.కోట
మండల పరిధిలోని నాయకనేరి అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత పులి మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. మంగళవారం రాత్రి నాయకనేరి అటవీ ప్రాంతంలో రోడ్డు దాటే క్రమంలో గుర్తుతెలియని వాహనం చిరుత పులిని ఢీకొందని అటవీశాఖ అధికారులు తెలిపారు. రోడ్డు మధ్యన పడి ఉన్న చిరుత మృతదేహాన్ని గుర్తించిన వాహనదారులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. మృతి చెందిన చిరుతకు 10 ఏళ్ల వయసు ఉంటుందని, ఆడ చిరుతగా గుర్తించారు. ఇంత వయసున్న చిరుత ఒంటరిగా ఉండే అవకాశం లేదని తోడుగా మరో చిరుత ఉండే అవకాశం ఉంటుందని అటవీ శాఖ వారు భావిస్తున్నారు. సంఘటన జరిగిన ప్రాంతం తమిళనాడు పరిధిలోకి వస్తుందని, అక్కడ జరిగిన ప్రమాదాన్ని ఆంధ్ర వైపు మళ్లించేందుకు చిరుత మృతదేహాన్ని ఆంధ్ర సరిహద్దులో పడేసి ఉంటారని పలమనేరు ఎఫ్‌ఆర్‌ఒ శివన్న తెలిపారు. చిరుత మృతి చెందిన సమాచారాన్ని తమిళనాడు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చామని, చిరుత పంచనామా నిమిత్తం తిరుపతి వైద్యులకు సమాచారం ఇచ్చామని అధికారులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పలమనేరు ఎఫ్‌ఆర్‌ఒ శివన్న, డిఆర్‌ఓ చంద్రశేఖర్ రెడ్డి, అటవీ శాఖ సిబ్బంది సందర్శించారు.

బీసీ కార్పొరేషన్ ఈడీగా శ్రీదేవి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్
బీసీ కార్పొరేషన్ ఈడీగా శ్రీదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జీడి నెల్లూరు ఎంపీడీవోగా పనిచేసిన శ్రీదేవి ఉద్యోగోన్నతిపై బీసీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ పరిధిలో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్యాంకు రుణాలు అందించేందుకు కషి చేయనున్నట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన శ్రీదేవి జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించారు.

పంటలపై ఏనుగుల దాడి

వరి పంటను తొక్కినాశనం చేసిన ఏనుగులు, అటవీ ప్రాంతంలో ఏనుగులు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం నెరుకూరివారిపల్లి గ్రామ సమీపంలోని పంట పొలాలపై ఆరు ఏనుగులు మంగళవారం రాత్రి టమోటా, మామిడి, వరి పంటలపై దాడిచేసి తీవ్రంగా నష్టపరిచినట్టు రైతులు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి గ్రామ సమీపంలో తిరుగాడిన ఏనుగుల మంద ఆ తరువాత పలువురు రైతులకు చెందిన పంట పొలాలపై దాడిచేసి వరి పైరు తొక్కి వేయడంతోపాటు బిందు సేద్యం పైపులు, పరికరాలు ధ్వంసం చేసి రైతులకు నష్టం కలిగించాయి. సోమవారం రాత్రి ఆవులపల్లె మధురమలై కొండ ప్రాంతంలో తిష్టవేసిన ఏనుగుల గుంపు తిన్నగా నెరుకూరువారిపల్లి చేరుకుని పంటలను నష్టపరిచినట్టు రైతులు వాపోతున్నారు. ఈ విషయాన్ని అటవీ అధికారులకు తెలియజేశామని, ఏనుగుల భారీ నుండి తమను పంటలను కాపాడాలని రైతులు కోరారు.

ప్రజారక్షణ భేరి ర్యాలీలో చిత్తూరు జిల్లా నాయకులు

ప్రజారక్షణ భేరి ర్యాలీలో సిపిఎం చిత్తూరు జిల్లా నాయకత్వం

రెడ్ ఆర్మీ ర్యాలీలో సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

బహిరంగ సభలో చిత్తూరు జిల్లా నాయకులు

చిత్తూరుఅర్బన్: ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడలోని సిపిఎం నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరి కార్యక్రమంలో చిత్తూరు జిల్లా నుండి సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన రెడ్‌ఆర్మీ ర్యాలీలో సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, ర్యాలీలో నాయకులు ఓబుల్ రాజు, సురేంద్ర, గిరిధర గుప్తాతోపాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందిస్తున్న జెసి, మేయర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థలో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన అవుట్సోర్సింగ్ కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కులను జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ పంపిణీ చేశారు. నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం పరిధిలో అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తూ వి.రెడ్డప్ప పి.కోదండన్, టి.రామూర్తి, జి.మునెమ్మలు వివిధ కారణాలతో మరణించారు. వీరి కుటుంబాలకు అండగా నిలవడం కోసం నగరపాలక సంస్థ ద్వారా ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేశారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేసీ, మేయర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్ పాల్గొన్నారు.

జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారిగా సయ్యద్ మౌలా


సయ్యద్ మౌలానాను అభినందిస్తున్న అధ్యాపకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా ఇంటర్ విద్యకు సంబంధించి జిల్లా వత్తి విద్యాశాఖ అధికారి డిఈవోగా సయ్యద్ మౌలా కన్నం కళాశాల ప్రిన్సిపాల్ అదనపు బాధ్యతలు బుధవారం దయానందరాజు చేతుల మీదుగా చార్జ్ తీసుకున్నారు. దయానంద రాజు గతంలో డీఈఓగా పనిచేసే ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నూతన డిఈవోగా సయ్యద్ మౌలాకి ఈరోజు బాధ్యతలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మౌలా మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఇంటర్ విద్యలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివద్ధి కోసం ముఖ్యంగా విద్యార్థుల నమోదును పెంచడానికి మంచి పరీక్షా ఫలితాలు సాధించడానికి అవసరమైన ప్రణాళికలతో పనిచేస్తానని తెలిపారు. పిసిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మజీద్ బొమ్మసముద్రం కళాశాల ప్రిన్సిపాల్ శరత్ చంద్రశేఖర్, అధ్యాపకులు నూతన డీఈఓని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

సమరయోధుల త్యాగం మరువలేనిది..!



ప్రజాశక్తి - రామకుప్పం: గిరిజనుల కొరకు పాటుబడి బ్రిటిష్ వారిపై పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగం మరువలేనిదని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. బుధవారం రామకుప్పంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జన జాతీయ గౌరవ దివస్ (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2023) సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ జి.శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు యన్.రెడ్డెప్ప, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎస్.మూర్తిలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గిరిజనుల కొరకు పాటుబడి స్వాతంత్ర సమరయోధులు త్యాగాలు మరువలేమన్నారు. ఈనియోజకవర్గంలో ఉన్న గిరిజనుల అభివద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనదని, వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఈప్రభుత్వం రాజకీయంగా గిరిజనులకు అన్ని అవకాశాలు కల్పించిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. జగనన్న వసతి, దీవెన పథకం ద్వారా జిల్లాలో గిరిజనుల విద్యార్థులకు రూ.8.16కోట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గిరిజన సమస్యలు ఉంటే అధికారుల, ప్రజా ప్రతినిధుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ఎంపి రెడ్డెప్ప మాట్లాడుతూ గిరిజన పోరాట యోధుడు బిర్సా ముండా జయంతి నవంబర్ 15న జాతీయ గౌరవ దివస్ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నవంబర్ 15 నుండి 26 వరకు దేశవ్యాప్తంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2023 నిర్వహించాలని కేంద్రం ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి గిరిజన నాయుకులైన బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, కారం తమ్మన్నా దొర, గాము ఘంటం దొర, గాము మల్లు దొర, బోనంగి పాండు పడల్, సంకోజి ముకుంద, గోకిరి యోగ్రేసు, కుడుముల పెద్దబయన్న, హనుమంతప్ప, మగ్రి కామయ్య, తంబుర్రయ్య దొర, తగ్గి వీరయ్యదొర, పూలతమ్మయ్య, స్వాతంత్ర సమరయోధులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలను తిలకించిన జడ్పీ చైర్మన్ పిల్లలను అభినందించి వారికి రూ.10వేలు అందజేశారు. తహశీల్దార్ మురళి, ఎంపిడిఓ రాధాకష్ణ, ఎంపిపి సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ నితిన్ రాఘవరెడ్డి, సర్పంచులు బాబురెడ్డి, మురళి, మోహన్ నాయక్, చిన్నరాజ్ నాయక్, భాస్కర్ నాయక్, ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుకు ప్రాధాన్యత ఇవ్వాలి: డిఆర్‌ఓ

ప్రజాశక్తి- చిత్తూరు : అర్హత ఉన్న ఓటర్ల నమోదు ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సున్నా డోర్ నెంబర్ కానీ ఒకే ఇంట్లో పది మందికి పైగా ఉన్న ఓటర్ల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. బుధవారం డిఆర్‌ఓ ఛాంబంలో డిఆర్‌ఓ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ ఈవిఎంల మొదటిస్థాయి తనిఖీ పూర్తి అయిందని, ఇందులో తిరస్కరించబడిన ఈవీఎంలను సంబంధిత కంపెనీకి తరలించడం జరుగుతుందని అన్నారు. 0 డోర్ నెంబర్ కలవారు లేదా 10 ఓటర్లకు పైగా ఒకే డోర్ నెంబర్లు ఉన్నట్లయితే అత్యంత జాగ్రత్తతో పరిశీలించాలని అన్నారు. ఓటర్ల నమోదు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ విధంగా అందరూ సహకరించాలన్నారు. మరణించిన వారు ఓటర్లు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా క్లైమ్‌లను సమర్పించాలని మరణించిన వారి కుటుంబ సభ్యులు లేదా సమీపంలో ఉన్నవారు కూడా క్లీన్ చేస్తే వెంటనే వారు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడతారని అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది అత్యంత పారదర్శక నిర్వహించేందుకు పరిశీలన కార్యక్రమం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నుంచి భాస్కర్, కాంగ్రెస్ నుంచి పరదేశి, వైయస్సార్సీపి నుంచి ఉదయ్ కుమార్, టిడిపి నుంచి మనోహర్ హాజరయ్యారు.

వివిధ పార్టీ ప్రతినిధులతో మాట్లాడుతున్న డిఆర్‌ఓ రాజశేఖర్

పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న పలమనేరు డిఎస్పీ

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రంలోని సోమల పోలీస్ స్టేషన్‌ను పలమనేరు సబ్‌డివిజనల్ పోలీసు అధికారి సుధాకర్ రెడ్డి బుధవారం తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని రికార్డులను, పరిసరాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందికి పలు సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో చెడ్డీ గ్యాంగ్ తిరుగుతున్నట్లు నమ్మదగిన సమాచారం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ రాత్రి వేళల్లో చెడ్డీ గ్యాంగ్ వీధులలో తిరుగుతూ 'ఆపదలో ఉన్నాం సాయం అందించండి అంటూ' అరవడం విచిత్ర శబ్దాలు చేయడం చేసి తీరా ఇంటిలోని వారు బయటకు రాగానే వారిపై దాడిచేసి ఇంటిలో దొంగతనానికి పాల్పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంటికి తాళం వేసి దూరప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందజేయాలని లేదా సచివాలయ మహిళా పోలీస్‌కు తెలియజేసి జాగ్రత్తపడాలని కోరారు. కార్యక్రమంలో సీఐ కష్ణారెడ్డి, ఎస్ఐ వెంకట నరసింహులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సదుం పోలీస్ స్టేషన్‌లో తనిఖీ

సదుం: స్థానిక పోలీస్ స్టేషన్‌ను పలమనేరు డిఎస్‌పి కష్ణారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది విధినిర్వాహణలపై ఎస్ఐ మారుతిని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్‌క్వార్టర్స్ పరిసర ప్రాంతాలను డిఎస్‌పి పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు.

విద్యార్థులకు జీజేఎం ట్రస్ట్ చేయూత

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక నగరంలోని పిసిఆర్ ఉన్నత పాఠశాల, పిఎన్‌సి మున్సిపల్ హైస్కూల్‌లో జిజెఎం చార్టిబుల్ ఫౌండేషన్ ఛైర్మెన్ గురజాల జగన్ మోహన్ తనయుడు గురజాల నితీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ట్రస్ట్ నిర్వాహకులు చెన్నకేశవ నాయుడు విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్నులు, తినుబండారాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడూతూ ట్రస్ట్ తరపున చిత్తూరు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యారంగాభివద్ధికి నిరంతరం పాటుపడతామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు నాయకులు హేమాద్రి నాయుడు, రాధాకష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

19న సీనియర్
జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి- నగరి

ఉమ్మడి చిత్తూరు జిల్లా సీనియర్ బాల్‌బాడ్మింటన్ జట్టుకు క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ కాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఆవరణలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు వెంకటస్వామి సమక్షంలో క్రీడాకారుల ఎంపిక ఉంటుందన్నారు. క్రీడాకారులు ఆదార్ కార్డు, బ్లడ్ గ్రూప్ రిసిప్ట్‌లు తప్పనిసరిగా తీసుకురావాలని, డ్రెస్‌కోడ్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎంపికైన క్రీడాకారులకు డిసెంబర్ 9వ తేదీన అనంతపురం జిల్లాలో జరిగే అంతర్‌జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొంటారన్నారు, వివరాలకు 70137 54776 నెంబరుకు సంప్రదించాలన్నారు.

పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని మేటిమంద, తుగడంవారిపల్లి ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ నిర్వహించి ఉపాధ్యాయులకు పలు సూచనలను అందజేశారు. వంటమ్మలు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యంగా రుచికరంగా విద్యార్థులకు వండిపెట్టాలని మెనూ ప్రకారమే ప్రతిరోజు వంటచేసి వడ్డించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మేటిమంద పాఠశాలలో రికార్డుల పరిశీలన ఎంఈవో

టీకాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- యాదమరి : వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని యాదమరిలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఒక వివాహిత గర్భం దాల్చిన నాటి నుంచి తను ప్రసవించి చిన్నారికి ఐదు సంవత్సరాలు వయసు వచ్చేంత వరకు మనం అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలను గూర్చి క్షుణ్ణంగా వివరించాలన్నారు. అలాగే ప్రతి గర్భవతి కాన్పుకు ముందు కనీసం నాలుగు పర్యాయాలైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యులచే పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేసుకోవాలని దానివల్ల తల్లీబిడ్డ సురక్షితంగా ఉంటారన్న విషయాన్ని వారికి వివరించాలని చెప్పారు. 100శాతం వ్యాధినిరోధక టీకాలు వేస్తే మాతాశిశు మరణాలు నివారించవచ్చని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సూచించారు. మహిళా ఆరోగ్య కార్యకర్త అపర్ణ, శిల్ప, ఆశా కార్యకర్తలు రూబీ, ధనలక్ష్మి, అరుణ, లత ఉన్నారు.

తాగునీటి పైపులైన్ ఏర్పాటు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కందూరు గ్రామ పరిధిలోని ఎన్జీపురం, ఊటుపల్లి గ్రామాలకు ప్రధాన రహదారి విస్తరణ పనుల కారణంగా ఇదివరకు ఉన్న పైప్‌లైన్ పగిలిపోవడంతో సర్పంచ్ బాషా మసూద్, పంచాయతీ కార్యదర్శి జయశంకర్ నూతన పైప్లైన్ ఏర్పాటుచేసి కొళాయి కనెక్షన్లను ఇచ్చారు. ప్రజలు తాగు నీటికి ఇబ్బంది పడకుండా ఉండడం కోసం నూతన పైప్లైన్ ఏర్పాటుచేసి సత్వరం తాగునీటి పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో మెకానిక్ బాష, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సదుపాయాలతో కూడిన విద్య
సీఎంవో ఉదయలక్ష్మి

ప్రజాశక్తి- నగరి : ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలతో కూడిన విద్య అందిస్తున్నామని సీఎంవో ఉదయలక్ష్మి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం, ఎం.కొత్తూరు ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభ్యసన సామగ్రి నుంచి పౌష్టికాహారం వరకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నారని అన్నారు. పాఠశాలలు నవీకరించి అన్ని సదుపాయాలను సమకూర్చడం జరిగిందన్నారు. స్నేహపూరిత, ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠాలు బోధిస్తున్నారన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఫోర్టిఫైడ్ రైస్ వలన ఏర్పడే లాభాలపై అవగాహన ఏర్పరిచారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు గీతాకుమారి, నమశ్శివాయం, మునిరత్నం పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

కార్వేటినగరంలో..

బంగారుపాళ్యం: పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పొందవచ్చని ప్రధానోపాధ్యాయులు ధనంజయరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయా 56 వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయాల్లో లభించే పుస్తకాల ప్రదర్శన కార్యక్రమం గ్రంథాలయాధికారి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ధనంజయరాజు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పుస్తకాలు రచించి భావితరాల అభివద్ధి కోసం బాటలు వేశారని అన్నారు. ఉపాధ్యాయులు లీలా రామకష్ణంరాజు, అహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు

కార్వేటినగరం: జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుబాబు బుధవారం కార్వేటినగరంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు, భారత రామాయణ, ఏపీఎస్‌సి వైద్యఆరోగ్య చిన్నపుస్తకాల గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్, నవలలు మొదలుకు పుస్తకాలను ప్రదర్శించబడినవి, కార్వేటినగరంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఎలా జరుగుతుందని పరిశీలించారు. అలాగే విద్యార్థులు ఎంతమంది లేబర్‌కి రెగ్యులర్‌గా వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది మెంబర్షిప్ తీసుకున్నారు, ఎంతమంది పుస్తకాలు ఇంటికి తీసుకుని వెళు_న్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరు మెంబర్షిప్ తీసుకొని రెగ్యులర్‌గా విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి చదవడం అలవర్చుకోవాలని పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని తెలిపారు. గ్రంథాలయ అధికారి శంకర్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

- గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ మధుబాబు

సోమల: గ్రంథాలయాల ఆవశ్యకత, పుస్తక పఠనంపై విద్యార్థులకు గ్రంథాలయ అధికారి రామకష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య అవగాహన కల్పించారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పుస్తక పఠనం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని విద్యార్థులు నిత్యం పుస్తకాలు చదవడం వల్ల ఎంతో జ్ఞానం విజ్ఞానం పెరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలంటే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఆంజనేయులు శెట్టి తెలిపారు. బుధవారం గంగాధర్ నెల్లూరుశాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మధుబాల కార్యదర్శి శర్మ ఆదేశాల మేరకు గ్రంథాలయ వారోత్సవాలను రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా గంగాధర నెల్లూరు ఎంఈఓ ఆంజనేయులు శెట్టి హాజరై పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ అధికారి గజేంద్ర బాబు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

గంగాధర నెల్లూరులో..

రాష్ట్రస్థాయి పోటీలకు ఆర్కేస్సార్ విద్యార్థులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్రస్థాయి పోటీలకు ఆర్కేఎస్సార్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తూ హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 9,10వ తేదీల్లో విశాఖ పట్టణంలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్–14 విభాగంలో వాలీబాల్, హ్యాండ్బాల్ పోటీల్లో 9వ తరగతి చదువుతున్న నిఖిల్ ఆర్య, జశ్వంత్‌లు క్రీడల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయస్థానంలో నిలిచి ప్రసంసాపత్రాన్ని అందుకున్నారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం తెలిపారు. ఉపాధ్యాయులు ఉమాశంకర్, మాధవరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు మాండవ్య పలువురు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర ఖోఖో జట్టుకు టేకుమంద విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అండర్– 17 రాష్ట్రస్థాయి బాలికల విభాగం ఖోఖో జట్టుకు మండలంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అండర్ – 17 విభాగంలో చిత్తూరు జిల్లా తరపున రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నిఖిత హాస్మిత ఎంపికయ్యారని, వీరు ఈనెల 16, 17, 18 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లాలో కాకినాడ జరుగుతున్న 67వ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు అమర్నాథ్ సర్పంచ్ రత్నయ్య క్రీడాకారులని అభినందించారు.

బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులకు అభినందన

ప్రజాశక్తి- నగరి: మండలంలోని తడుకుపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలోనే ఉన్నా జాతీయ రహదారిని దాటుకొని విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించుకున్నారు. దీంతో సిఐ సురేష్ ఈ ప్రాంతంలో రెండు బారికేడ్లను ఏర్పాటుచేసి వేగంగా వచ్చే వాహనాలు ఈ ప్రాంతంలో నెమ్మదిగా వెళ్లేలా ఏర్పాటుచేశారు. దీంతో వైస్ ఎంపీపీ కన్నియప్ప, విద్యార్థులు సీఐని పూలదండలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజాకుల్లాయప్ప పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్షిప్‌కు 42 మంది ఎంపిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భారత ప్రభుత్వం కేంద్ర మానవాభివద్ధి మంత్రిత్వశాఖ సహకారంతో కేంద్ర ఉన్నత విద్యాశాఖ కాలేజీ యూనివర్సిటీ విద్యార్థులకు ఆర్థిక చేయూతకు ఉద్దేశించిన సెంట్రల్ సెక్టార్ స్కాలర్షిప్‌ను అందిస్తోంది. స్థానిక రుక్మిణి కష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాలకు చెందిన 42 మంది విద్యార్థులు స్కాలర్షిప్‌కు అర్హత సాధించారని కళాశాల కరస్పాండెంట్ బద్రినారాయణ తెలిపారు. చదువు పట్ల ఆసక్తి తపన ఉండి ఆర్థిక పరిస్థితులు సహకరించక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను ప్రోత్సహించే విధంగా కేంద్ర ప్రభుత్వం మార్చి 2023 ఇంటర్ ఫలితాలు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అందించడం అయిందని అన్నారు. ఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి ఐదేళ్లపాటు ఉపకార వేతనం అందిస్తోందన్నారు. డిగ్రీ, బీటెక్ స్థాయిలో మూడు ఏళ్లతో పాటు ప్రత్యేక రూ.10వేలు చెల్లిస్తారని, ఆఖరి 2 సంవత్సరాలకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం ప్రతిఏటా 20,000 చెల్లిస్తారని తెలిపారు. తమ కళాశాలలో 42 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు అభినందించారు. ఆర్కే జూనియర్ కళాశాల అధ్యాపక బందం పాల్గొన్నారు.

'జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం'

ప్రజాశక్తి - కార్వేటినగరం: రాష్ట్రాభివద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే సాధ్యమని మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆశత్తూరు సచివాలయం వద్ద సర్పంచ్ పుష్పాంజలి, జేసీఎస్ కన్వీనర్ పురంధర్ ఆధ్వర్యంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రాభివద్ధి చేసిన జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఎంపీడీవో మోహన్ మురళీ, ఈవాఆరి లక్ష్మీపతి, నాయకులు సర్వేశ్వర్, చందు రాజు, శ్రీనివాసులు నాయుడు, మునేంద్ర పలువురు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్ రాజా అన్నారు. బుధవారం మండలంలోని బంగారుపాళ్యం–2 సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం సర్పంచ్ ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. జడ్పిటిసి సోమశేఖర్, కోఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, ఏఎంసీ ఉపాధ్యక్షులు సర్దార్, ఎంపీటీసీ ఉష, ఇంచార్జ్ ఈవోపీఆర్డి దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు శంకర్, అవంతి నాయకులు కష్ణమూర్తి సుబ్రహ్మణ్యం జగదీష్ పాల్గొన్నారు.

సదుం: 2024 సాధారణ ఎన్నికలలో సదుం మండల పరిధిలో వైఎస్ఆర్ పార్టీకి అత్యధిక ఓట్లు సాధిస్తామని సింగిల్ విండో వైస్‌ఛైర్మన్ పెద్దిరెడ్డి రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం అమ్మగారిపల్లి పంచాయతీ పరిధిలోని కలకట వారిపల్లి, దిగువ జాండ్రపేటలో ఆయన పార్టీ కార్యకర్తలతో ఇంటింటా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి? కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వరలక్ష్మి, కన్వీనర్, గహసారధులు, వార్డు సభ్యులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..



బంగారుపాళ్యంలో..

ప్రజల భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ
పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ మురళీమోహన్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రజల భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ అని టిడిపి పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ మురళీమోహన్ అన్నారు. బుధవారం మండలంలోని సదకుప్పం పంచాయతీలో మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో బాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి అధికార పార్టీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. అలాగే రాబోవు ఎన్నికల్లో టిడిపికి మద్దతు తెలపాలని కోరారు. నాయకులు రమేష్, మాధవ, బాలవాసుదేవ, హేమచంద్ర, మార్కొండయ్య పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తల కుటుంబాలకు
ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ, పామబోయినపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త చంగరాయరెడ్డి, చిక్కుపల్లి తాండకి చెందిన సుగేంద్ర నాయక్ అనారోగ్యంతో మతిచెందారు. బుధవారం ఎమ్మెల్సీ భరత్, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, వారి భౌతికకాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ భరత్ రూ.10వేల చొప్పున మతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. పార్టీ ఎల్లప్పుడు తమ కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారి వెంట ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి నితిన్ రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచులు మురళి, రాజగోపాల్, వైస్ సర్పంచ్ రామలింగారెడ్డి ఉన్నారు.

క్రైం న్యూస్

ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి
రాగి వైర్లు చోరీ

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు

మండలంలోని నూతన గణేష్ పురం గ్రామంలో ఓ రైతుకు చెందిన ట్రాన్స్ఫార్మర్‌ను పగలగొట్టి అందులోని రాగి వైర్లను చోరీ చేసుకుని వెళ్ళిన సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించి బాధ్యత రైతు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆంబోదరపల్లి పంచాయతీ నూతన గణేష్ పురం గ్రామంలో గల గోవిందరెడ్డి కుమారుడు రామస్వామిరెడ్డికి చెందిన పొలంలో సోమవారం అర్ధరాత్రి ట్రాన్స్ఫార్మర్‌ను విద్యుత్ స్తంభం నుంచి దించేసి పగలగొట్టకుండా వెళ్లిపోయారన్నారు. దీంతో ఆవలకొండలో విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చామని, వారు సంఘటన స్థలానికి వచ్చి చూసి ఉన్నతాధికారులకు స్థానిక విద్యుత్ అధికారులు సమాచారం చేరవేశారని తెలిపారు. అయితే మంగళవారం అర్ధరాత్రి యథాప్రకారంగా గుర్తుతెలియని వ్యక్తులు మళ్ళీ ఆ చోటికి వచ్చి కిందపడదోసిన ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులోని రాగివైర్లను చోరీ చేసుకుని వెళ్లినట్టు బుధవారం ఉదయం బాధిత రైతు కుటుంబంలోని సభ్యులు పొలం దగ్గర వెళ్ళినప్పుడు గుర్తించామన్నారు. ఈవిషయం తెలిసిన వెంటనే విద్యుత్‌శాఖ అధికారులు, పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసినట్లు రైతు పేర్కొన్నారు.

రూ.2లక్షల ఉచిత బీమా

ప్రజాశక్తి - సదుం

స్థానిక డిసిసి బ్యాంకు బ్రాంచిలో జీరో అకౌంట్ ఓపెన్ చేసుకున్న ఖాతాదారులకు సదుం డిసిసి బ్యాంకు రూ.2లక్షలు ఉచిత బీమా ప్రీమియం చెల్లిస్తుందని మేనేజర్ త్యాగరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు డిసిసిబిలో జీరో అకౌంట్ , జీరో బ్యాలన్స్ అకౌంట్, రూపే డెబిట్ కార్డు, రూ.2 లక్షల ఉచితబీమా పొందాలని కోరారు. మండల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ద్విచక్ర వాహనాలు వేలం

ప్రజాశక్తి -రామకుప్పం

మండలంలో వివిధ సంఘటనల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలు వేలం వేస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఈనెల 18వ తేదిన రామకుప్పం పోలీస్‌స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించన్నుట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనేందుకు ఆసక్తిగల వారు ఆదార్ కార్డు జెరాక్స్ కాపీ, రూ.5వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

వైభవంగా స్కందషష్ఠి ఉత్సవాలు

ప్రజాశక్తి- నగరి

పట్టణ పరిధి కరకంఠేశ్వరస్వామి ఆలయంలో స్కందషష్ఠి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం వల్లిదేవసేనా సమేత సుబ్రమణ్య స్వాములను ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి పుష్పాలంకరణ ఆలయ ప్రదక్షిణ చేశారు. అనంతరం భక్తుల దర్శనార్థం ఆలయ మండపం వద్ద ఉంచారు. ఆలయ ప్రదక్షిణలోను, అభిషేక పూజల్లోను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రాహ్మణ సంఘం వారు బిల్వార్చన నిర్వహించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం పర్యవేక్షించారు.

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.703 of 2022
Between
Canara Bank,Bangarupalyam Branch rep., by its Branch Manager ....Plaintiff
And
Smt C.Haritha and others ...Defendants
SUIT SUMMONS TO 1ST DEFENDANT
To
Smt C.HARITHA, W/o G.Naveen Kumar, D.No.2-90, T.Venkatapuram Village, Perumallapalli Post,Bangarupalyam Mandal,Chittoor District
Sir,
Please take notice that the plaintiff bank has filed the above suit against you and others for recovery of the amount. The said suit is posted to 06.12.2023 for your appearance. If you have got any objections you may appear on 06.12.2023 at 10.30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.
M.SUBRAMANAYAM REDDY
Advocate for Plaintiff
Place: Chittoor, Date: 14/11/2023

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.907 of 2022
Between
Sapthagiri Greameena Bank, Mogili Branch, rep by its Regional Manager ....Plaintiff
And
M.Venkatesh and another ...Defendants
SUIT SUMMONS TO 2nd DEFENDANT
To
A.Prakash, S/o Ramaiah, Tekumanda Village and Post, Bangarupalyam Mandal, Chittoor District
Sir,
Please take notice that the plaintiff bank has filed the above suit against you and M.Venkatesh for recovery of the amount. The said suit is posted to 04.12.2023 for your appearance. If you have got any objections you may appear on 04.12.2023 at 10.30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.
M.SUBRAMANAYAM REDDY
Advocate for Plaintiff
Place: Chittoor, Date: 14/11/2023

IN THE COURT OF THE i ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.571 of 2022
Between
State Bank of India,K.G.Sathram Branch,Rep by its Branch Manager ....Plaintiff
And
Smt V.Rajeswari and others ...Defendants
SUIT SUMMONS TO DEFENDANTS 2 AND 3
To
1.V.Babul Reddy, S/o Late V.Mohan Reddy,
2.V.Satheesh Reddy, S/o Late V.Mohan Reddy
Both are residing at Kurmaipalli Village, Budithireddipalli Post, Bangarupalyam Mandal, Chittor District.
Sir, Please take notice that the plaintiff bank has filed the above suit against you and V.Rajeswari for recovery of the amount. The said suit is posted to 22.11.2023 for your appearance. If you have got any objections you may appear on 22.11.2023 at 10.30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.
M.SUBRAMANAYAM REDDY
Advocate for Plaintiff
Place: Chittoor, Date: 14/11/2023

In the court of 5th Additional District Judge of Tirupati.
I.A. No. 515, 516 & 517 of 2022
A.S.No. 82 of 2013
SARASWATHI ... **Plaintiff**
and
G Vardha Reddy and others ***...Defendants***
To. **11)** Ashok Kumar, Husband of Late G.Haritha, D.No. 135, 1st Cross, 1st Main, Maruthi Nagar, Nagasetty Halli, Bangalore - 94. **12)** Lokanadha Reddy, **13)** Chandra Sekhar Reddy both are Residing at Bandakindha Palli Village, Penumur Mandal, Chittoor Dist.
NOTICES TO RESPONDENT NO. 11 TO 13
Please take Notice that the above I.As are posted to 20.11.2023 for your appearance either in person or through your advocate. Failing which the above I.A s wil be decided exparte.
(By the order of the Court)
MATTA PURUSHOTHAM REDDY
Advocate for Petitioner